# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 16.01.2025 | 24 క్యారెట్లు 77,215.00 | కిలో వెండి 98,447.00 | 30°C | సంపుటి:3 | సంచిక:85

www.vishalabharati.com


## కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట.. బలమైన వాదనలు వినిపించాలి

- నీటి కేటాయింపులపై అధికారులకు సీఎం సూచన
- 'గోదావరి-బనకచర్ల'పై అభ్యంతరాలతో కేంద్రానికి, ఏపీ సీఎంకు లేఖలు రాయాలి
- నీటి పారుదల శాఖ సమీక్షలో ఆదేశాలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం 1956లోని సెక్షన్ 3 ప్రకారం తెలంగాణకు నీటి కేటాయింపులు చేపట్టాలంటూ కృష్ణా ట్రైబ్యునల్ 2 ఎదుట బలమైన వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ

..మిగతా 2 లో



# విచారణ జరగాల్సిందే..!

## ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను కొట్టేయలేం

- ఫార్ములా ఈ–రేస్ కేసులో సంచలనం
- సుప్రీం కోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు
- క్వాష్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం కోర్టు నిరాకరణ
- హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమన్న సుప్రీం కోర్టు
- క్వాష్ పిటిషన్ వెనక్కి తీసుకున్న కేటీఆర్
- నేడు ఈడీ విచారణకు కేటీఆర్
- అరెస్టు చేస్తారేమోనని బీఆర్ఎస్‌లో టెన్షన్

*"బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. ఫార్ములా ఈ–రేస్ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దీంతో క్వాష్ పిటిషన్‌ను కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. ఫార్ములా ఈ–కార్ రేసులో హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను వేశారు. దీనిపై బుధవారం సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. ఇరువర్గాలు తమ వాదనలు వినిపించాయి. అయితే ఈ వ్యవహారంలో సుప్రీంలో కేటీఆర్‌కు నిరాశే ఎదురైంది. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది.*

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

తన క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ తెలంగాణ హైకోర్టు ఈనెల 7న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కొనసాగించడానికి జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలేలతో కూడిన ధర్మాసనం విముఖత చూపింది. దాంతో పిటిషన్ ఉపసంహరించుకొని తదుపరి కార్యాచరణకు ఉపక్రమించే స్వేచ్ఛ ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాదులు కోరగా అందుకు ధర్మాసనం సమ్మతించలేదు. తాము ఇందులో ఎలాంటి స్వేచ్ఛ ఇవ్వబోమని, ఉపసంహరణకు మాత్రమే అవకాశం ఇస్తామని పేర్కొంటూ పిటిషన్‌ను 'డిస్మిస్డ్ యాజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు విచారణ ప్రారంభమైన వెంటనే కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది అర్యామా సుందరం వాదనలు ప్రారంభిస్తూ... ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1) ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1A) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు

- జిల్లా జడ్జిల పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం
- సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్‌కు తాత్కాలిక బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి



..మిగతా 2 లో

## 5.5 కోట్ల మంది పుణ్యస్నానాలు

- సంక్రాంతి ఒక్క రోజే 3.5 కోట్ల మంది
- ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తులు

## మంత్రివర్గ విస్తరణపై కదలిక

- సీఎం, ఏఐసీసీలదే తుది నిర్ణయం.. రాష్ట్రానికి రాహుల్ గాంధీ
- సూర్యాపేట లేదా ఖమ్మంలో 'సంవిధాన్ బచావో' సభ
- నెలాఖరుకు నామినేటెడ్ పదవుల భర్తీ..
- స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- రాష్ట్ర మంత్రులతో కేసీ వేణుగోపాల్ భేటీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేపట్టాలన్న దానిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ నాయకులు చర్చించుకొని ఒక నిర్ణయానికి వస్తారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీతోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంస్థాగత అంశాలతోపాటు ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పీసీసీ కార్యవర్గ కూర్పుపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం,

..మిగతా 3 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొడతాం

- కాంగ్రెస్ ఆఫీసులపై దాడి చేస్తాం
- ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశాననే ప్రచారం అవాస్తవం
- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- విచారణకు రావాలని మరోసారి పోలీసుల నోటీసులు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కరీంనగర్ కలెక్టరేట్ లో జరిగిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ సమీక్షలో తాను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశాననే ప్రచారం అవాస్తవం అని తొలుత తనపై సంజయే దాడి చేశారన్నారు. తనపై మంత్రి

..మిగతా 3 లో

## కూనంనేని ఎమ్మెల్యే సభ్యత్వం రద్దవుతుందా..?

- ఎమ్మెల్యే పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల అఫిడవిట్ లో సమగ్ర వివరాలు వెల్లడించని కూనంనేని
- హైకోర్టులో సవాల్ చేసిన నందూలాల్ అగర్వాల్
- అఫిడవిట్ పిటిషన్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టుకు కూనంనేని
- పిటిషన్ ను డిస్మిస్ చేసిన ధర్మాసనం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సుప్రీంకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. తనపై దాఖలైన ఎన్నికల అఫిడవిట్ పిటిషన్ ను రద్దుచేయాలని ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే.. సుప్రీంకోర్టు కూనంనేని పిటిషన్ ను డిస్మిస్ చేసింది. ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కొనేందుకు ఎమ్మెల్యే కూనంనేని సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫార్మ్ 26 ఎన్నికల అఫిడవిట్ లో సమగ్ర వివరాలు వెల్లడించలేదని కొత్తగూడెంకు చెందిన నందూలాల్



అగర్వాల్ అనే వ్యక్తి పిటిషన్ వేశారు. ఈ క్రమంలో ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ

..మిగతా 3 లో



..మిగతా 3 లో

## ప్రధాని మోదీ ఆదేశాలతో ఇందూరుకు పసుపుబోర్డు

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభం
- పసుపు బోర్డు ఏర్పాటుతో నిజామాబాద్‌కు మహర్దశ
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

## హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ హైకోర్టుకు త్వరలోనే కొత్త న్యాయమూర్తులు రానున్నారు. 2025 జనవరి 11వ తేదీన సుప్రీంకోర్టు కొలిజియం భేటీ అయ్యింది. ఈ భేటీలో నలుగురు జిల్లా కోర్టు జడ్జిలను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించేందుకు కొలిజియం ఆమోదం తెలిపింది. జస్టిస్ రేణుక, జస్టిస్ నందికొండ నర్సిం-గ్‌రావు, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్‌రావు పేర్లను కేంద్రం ప్రభుత్వానికి కొలిజియం సిఫార్సు చేసింది. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే నలుగురు హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులు కానున్నారు. కాగా, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే బదిలీ అయిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ఆయననున బాంబై కోర్టు సీజేగా నియమించింది. ఆలోక్ అరాధే స్థానంలో తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా సుజయ్ పాల్ నియమితులయ్యారు.

GENERAL NEWS



## క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌ఝాన్సీ రెడ్డి

విశాలభారతి, పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని, గ్రామీణ స్థాయిలో క్రీడా సౌకర్యాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. క్రీడలు మన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక శక్తిని కూడా పెంపొందిస్తాయని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం క్రీడాకారులతో సమావేశమై ముచ్చటించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు. క్రీడలు మన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శక్తిని కూడా పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సహనం, సామూహిక సమన్వయం వంటి విలువలను నేర్చుకోవచ్చని చెప్పారు. జిల్లాస్థాయి క్రీడా ఉత్సవాలు యువతలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని, గ్రామీణ స్థాయిలోనూ క్రీడా సౌకర్యాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నదని వివరించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్రం తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువ క్రీడాకారులకు పిలుపునిస్తూ, క్రీడలను మనుగడగా తీసుకొని కృషి చేయాలని, విజయాల కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఉన్న ప్రతిస్పర్ధలను అధిగమించే శక్తి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధం సంఘ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడా ప్రేమికులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేశారు.



## విచారణ జరగాల్సిందే..!

తరువాయి భాగం

స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురు దెబ్బే తగిలింది.

ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ వాదనలు ప్రారంభిస్తూ... ''ఇందులో దర్యాప్తు జరగాల్సి ఉంది. ఇక్కడ ఎఫ్ఐఆర్ దాఖలైన 24 గంటల్లోనే పిటిషనర్ క్వాష్ పిటిషన్ వేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి గవర్నర్ అనుమతిచ్చారు'' అని తెలిపారు. తర్వాత కేటీఆర్ తరపు న్యాయవాది తన వాదనలు కొనసాగిస్తూ ''అవినీతి కేసుల్లో ఎఫ్ఐఆర్‌కు ముందు ప్రాథమిక విచారణ నిర్వహించాలి. ఇక్కడ అలాంటిదేమీ లేకుండానే గవర్నర్ డిసెంబరు 17న అనుమతిస్తే 18న సాయంత్రం 5.30 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు'' అని పేర్కొన్నారు. అందుకు జస్టిస్ బేలా ఎం.త్రివేది స్పందిస్తూ ''అలాంటిదేమీ లేదు. ఈ కేసును పూర్తిగా కొట్టేయాలని కోరడానికి మీరు తీసుకున్న ప్రాతిపదిక మాత్రమే అది'' అని వ్యాఖ్యానించారు. తర్వాత ముకుల్‌రోహత్గీ జోక్యం చేసుకుంటూ పిటిషనర్ ఈ కేసులో ఇప్పటికే రక్షణలు పొందారని, ఆయనకు ఇంకేం కావాలని ప్రశ్నించారు. అందుకు కేటీఆర్ న్యాయవాది అర్యామా సుందరం బదులిస్తూ ''ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయాలనుకుంటే చేయమనండి. ఇక్కడ ప్రశ్న అది కాదు. రాజకీయ కక్షసాధింపునకు ఒక ముగింపు అన్నది ఉండాలి. ఆర్థికశాఖ అనుమతి తీసుకోకుండా కారు రేస్ నిర్వాహకులకు చెల్లింపులు చేసినట్లు ఆరోపిస్తున్నప్పటికీ ఇందులో ఆర్థికశాఖను, డబ్బు అందుకున్న సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదు'' అని పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్ బేలా ఎం.త్రివేది జోక్యం చేసుకుంటూ క్వాష్ పిటిషన్‌ను 19న దాఖలు చేశారా? అని ప్రశ్నించారు. అందుకు ప్రభుత్వ న్యాయవాది రోహత్గీ అవునని బదులిచ్చారు. అర్యామా సుందరం బదులిస్తూ... ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలన్నీ ఒకవేళ నిజమే అనుకున్నప్పటికీ వాటికి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1ఏ) వర్తించదని, అందుకే క్వాష్ పిటిషన్ వేశామన్నారు. దీనిపై జస్టిస్ బేలా ఎం.త్రివేది జోక్యం చేసుకుంటూ... ''ప్రభుత్వ ఉద్యోగి అవినీతిపరుడా... కాదా అన్నది చేప నీరు తాగుతోందా... లేదా అని ప్రశ్నించడం లాంటిది. ఒకవేళ అవునంటే... ఎప్పుడు అన్న ప్రశ్న తలెత్తుతుంది? అందువల్ల విచారణ అవసరం'' అని పేర్కొన్నారు.

**నేడు ఈడీ విచారణకు కేటీఆర్**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను.. గురువారం ఈడీ విచారించనుంది. 16న తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఇప్పటికే ఈడీ కేటీఆర్‌కు తెలిపింది. ఈ క్రమంలో గురువారం ఉదయం 10 గంటలకు నందినగర్‌లోని తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ కార్యాలయానికి బయల్దేరనున్నారు. ఉదయం 10.30 గంటలకు ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న ఈడీ కార్యాలయానికి కేటీఆర్ చేరుకుని విచారణకు హాజరు కానున్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా కేటీఆర్‌ను ఈడీ విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విచారణకు కేటీఆర్ ఒక్కరే హాజరవుతారా.. లేక న్యాయవాదితో అటెండ్ అవుతారా.. అన్నది సస్పెన్స్ గా మారింది. ఈ ఫార్ములా కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే ఐఏఎస్ అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. వారి స్టేట్ మెంట్ ఆధారంగా కేటీఆర్ ను విచారించనున్నట్లు తెలుస్తోంది. క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో విచారణ తరువాత కేటీఆర్‌ను ఈడీ అరెస్టు చేస్తుందేమో అని బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన మొదలైంది.





## పాలకుర్తి నియోజకవర్గంలో.. అట్టహాసంగా ముగ్గుల పోటీలు

- హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- ప్రతిభను ప్రదర్శించిన మహిళలు
- అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రాజమోహన్ రెడ్డి దంపతులు, హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులు



విశాలభారతి, పాలకుర్తి:

పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వందలాది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించారు. సమాజ సేవలో భాగంగా చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని.. సామాజిక సేవలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.

**కొడకండ్ల మండల కేంద్రంలో..**

కొడకండ్ల మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు.

సమాజ సేవలో భాగస్వామ్యంగా హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

**పెద్దవంగర మండల కేంద్రంలో..**

పెద్దవంగర మండల కేంద్రంలోని ZPHS పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

**దేవరుప్పుల మండల కేంద్రంలో..**

హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

**తొర్రూరు మండల కేంద్రంలో..**

తొర్రూరు మండల కేంద్రంలో ZPHS పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేసారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

**రాయపర్తి మండల కేంద్రంలో..**

రాయపర్తి మండల కేంద్రంలోని ZPHS పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేసారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గతానికి భిన్నంగా రాష్ట్రంలో ఈసారి ఎప్‌సెట్ అగ్రికల్చర్‌తో ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, మే 2 నుంచి 5వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం మొత్తం ఏడు ప్రవేశ పరీక్షల తేదీలను వెల్లడించింది. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలపడంతో ప్రవేశ పరీక్షల తేదీలను విద్యామండలి విడుదల చేసింది.

ఈసారి ప్రవేశ పరీక్షలను ముందుగా జరుపుతామని గతంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ప్రకటించగా.. గతం కంటే ఈసారి మరింత ఆలస్యం అవుతుండటం గమనార్హం. మొత్తం ఏడు ప్రవేశ పరీక్షల్లో ఐదు జూన్ నెలలో జరగనున్నాయి. జూన్ 19వ తేదీతో పరీక్షలు ముగియనున్నాయి. సాధారణంగా ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎప్‌సెట్‌కు 45 రోజుల సమయం ఇచ్చేవారు. ఈసారి అగ్రికల్చర్ విద్యార్థులకు 39 రోజులు, ఇంజినీరింగ్ విభాగం వారికి 42 రోజుల వ్యవధి మాత్రమే మిగిలింది.

ఏప్రిల్ నెలాఖరులోనే ఎప్‌సెట్ ప్రారంభం కావడానికి, జూన్‌లో ఐదు పరీక్షలు జరుగుతుండటానికి కారణం ఈసారి నీట్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటమే అని తెలుస్తోంది. మే 6 నుంచి 10 రోజులపాటు నీట్‌ను ఆన్‌లైన్ విధానంలో జరపాలని కేంద్రం ఓ నిర్ణయానికి వచ్చింది. అందువల్ల మే 6 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర పరీక్షలను జరిపే వీలులేకుండా పోయింది. ఆ తర్వాత మే నెలలో 15 రోజులున్నా ఇతర జాతీయ పరీక్షలు ఉన్నాయని విద్యామండలి వర్గాలు చెబుతున్నాయి.



# మంత్రివర్గ విస్తరణపై కదలిక

తరవువాయి భాగం

పార్టీ పనితీరు భేషుగ్గా ఉందని కేసీ వేణుగోపాల్ ప్రశంసించారని, జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాల్సిందిగా దిశా నిర్దేశం చేశారని చెప్పారు. ఇక క్యాబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి, అధిష్ఠానం కలిసి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. డీసీసీ అధ్యక్ష పదవులు.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్నవారికే దక్కుతాయన్నారు. మంత్రివర్గ విస్తరణపై సీఎం, ఏఐసీసీ నాయకులు ఒక నిర్ణయం తీసుకుంటారని... విస్తరణలో కొందరు మంత్రులకు ఉద్వాసన పలుకుతారన్న విషయంపై నాకు సమాచారం లేదన్నారు. రాజ్యాంగ రక్షణ అంశంపై ఫిబ్రవరి రెండోవారంలోపు సూర్యాపేట, ఖమ్మంలలో ఏదో ఒకచోట భారీ బహిరంగసభ ఉంటుందని... దానికి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ పూర్తి సంతృప్తి వ్యక్తంచేసిందని.. ఇద్దరు మంత్రులు మినహా మిగిలిన వారంతా హాజరైన ఈ సమీక్షలో కేసీ వేణుగోపాల్ ప్రధానంగా పీసీసీ కార్యవర్గ కూర్పుపై దిశానిర్దేశం చేశారని తెలిపారు. కులగణన జరుగుతున్న తీరుతెన్నులపై ఆరా తీశారని.. అది పూర్తయ్యాక తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించినట్లు తెలిపారు. ఈ మేరకు నెలాఖరులోపు మిగిలి ఉన్న కార్పొరేషన్ల ఛైర్మన్లు, బోర్డు డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలన్నారు. మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన నాయకులతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గంలో గ్రామస్థాయిలో కార్యకర్తలకు అందుబాటులో ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పార్టీ జిల్లాల అధ్యక్షులను వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి సీఈసీకి పిలుస్తారని, అందుకే సమర్థులను నియమించాలని కేసీ వేణుగోపాల్ ఆదేశించారని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు.

## కూనంనేని ఎమ్మెల్యే సభ్యత్వం రద్దవుతుందా..?

తరవువాయి భాగం

హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి సమర్పించిన ఫార్మ్ 26 అఫిడవిట్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కూనంనేని తన భార్య పేరును పేర్కొనలేదని పిటిషన్ లో వెల్లడించాడు. ఇంకా లైసెన్స్‌డ్ నోటరీతో అఫిడవిట్ చేయించలేదని ఎన్నికల పిటిషన్ లో పేర్కొన్నారు. నందులాల్ వేసిన పిటిషన్‌ను క్వాష్ చేయాలంటూ ఎమ్మెల్యే కూనంనేని.. మొదట తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే తెలంగాణ హైకోర్టు. నందులాల్ పిటిషన్‌ను క్వాష్ చేయడానికి నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా బుధవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో కొద్ది రోజుల్లో నందులాల్ వేసిన పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# ప్రధాని మోడీ ఆదేశాలతో ఇందూరుకు పసుపుబోర్డు

- బడ్జెట్‌లో నిధుల కేటాయిపంఉ
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభం
- పసుపు బోర్డు ఏర్పాటుతో నిజామాబాద్‌కు మహర్దశ
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రధాని మోదీ ఆశీస్సులతోనే పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యమైందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌లతో కలిసి నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డును మంగళవారం ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. బోర్డుకు తొలి ఛైర్మన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డిని అభినందించారు. "గతంలో పంట ఉత్పత్తుల ఎగుమతులకు అంతగా ఆదరణ ఉండేది కాదు. మోదీ ప్రధాని అయ్యాక పరిస్థితి మారింది. తెలంగాణలో నాణ్యమైన పసుపు పండిస్తారు. అందుకే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కృషి ఎంతో ఉంది. రానున్న బడ్జెట్‌లో బోర్డుకు నిధులు, అధికారులను కేటాయిస్తాం. రెండేళ్లలో ఉత్పత్తులు రెండింతలు చేసి.. ఎగుమతులను ప్రోత్సహిస్తాం. ప్రపంచవ్యాప్తంగా పసుపు మార్కెటింగ్, ఎగుమతి, రవాణాపై బోర్డు దృష్టి సారిస్తుంది. 40 ఏళ్ల రైతుల కల నెరవేర్చాం" అని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. పసుపు బోర్డుపై అర్వింద్ బాండ్ రాసిచ్చినప్పుడు అందరు హేళన చేశారన్నారు. పట్టుబట్టి బోర్డును తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

**లక్షల మంది రైతుల కల నెరవేరింది..**

అర్వింద్ మాట్లాడుతూ.. సంక్రాంతి రోజున లక్షల మంది రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో వ్యాపార, వాణిజ్యపరంగా నిజామాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున లేఖలు రాయడం వల్లే బోర్డు ఏర్పాటైందని మంత్రి తుమ్మల అనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. పసుపు బోర్డు పేరుతో గతంలో పలువురు నాయకులు రైతుల్ని మోసం చేశారన్నారు. ఎంపీ అర్వింద్ రెండు నెలలుగా దిల్లీలోనే ఉండి బోర్డు ఏర్పాటయ్యేలా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపారన్నారు. పసుపు బోర్డుకు ఇన్‌ఛార్జిగా సుగంధద్రవ్యాల బోర్డు డైరెక్టర్ రేమాశ్రీ సుబ్రమణ్యం వ్యవహరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డి, కేంద్ర సుగంధద్రవ్యాల బోర్డు కార్యదర్శి హేమలత, కేంద్ర వాణిజ్యశాఖ సంయుక్త కార్యదర్శి కేసాంగ్ యాంగ్‌జోం శేర్పా, సుగంధ ద్రవ్యాల బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధానికి తెర..

- కాల్పుల విరమణకు ఇరు పక్షాల అంగీకారం
- ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తిత్వం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఇజ్రాయెల్ హమాస్ యుద్ధానికి తెరపడింది. ఇరు పక్షాల మధ్య ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం, ఉగ్రవాద సంస్థ హమాస్‌లు అంగీకరించాయి. చర్చలకు మధ్య వర్తిత్వం వహిస్తున్న ఖతార్ ప్రధాన మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహమాన్ బిన్ జాసిమ్ అల్ థానీ బుధవారం హమాస్, ఇజ్రాయెల్ ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ మీటింగ్ అనంతరం కాల్పుల విరమణకు ఇరు పక్షాలు అంగీకరించినట్టు తెలుస్తోంది. దీంతో 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పడినట్లైంది. ఈ ఒప్పందం ప్రకారం.. తమ వద్ద ఉన్న బందీలను హమాస్ విడుదల చేయనుండగా, పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ దశల వారిగా రిలీజ్ చేయనుంది. ఆరు వారాల పాటు ఈ ఒప్పందం అమలులో ఉండనుంది. అయితే కాల్పుల విరమణకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

అమెరికా మద్దతుతో ఈజిప్ట్, ఖతార్‌ల నేతృత్వంలో నెలల తరబడి కాల్పుల విరమణపై చర్చలు జరిగాయి. సుదీర్ఘ చర్చల తర్వాత తాము కాల్పుల విరమణకు దగ్గరగా ఉన్నామని ఇరుపక్షాలు గతంలో పరోక్షంగా వ్యాఖ్యానించాయి. ఈ నేపథ్యంలోనే ఖతార్ రాజధాని దోహాలో ఒప్పందం జరగడం గమనార్హం. అయితే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికన్నా కొద్ది రోజుల ముందే ఈ ఒప్పందం జరగడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గంలో సమర్పించాల్సి ఉంది. అక్కడ ఆమోదం లభించిన వెంటనే కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి రానున్నట్టు సమాచారం. త్వరలోనే ఇది అమలు కానున్నట్టు పలు కథనాలు వెల్లడించాయి.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొడతాం

తరవువాయి భాగం



శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు సంజయ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కన్ సింగ్ ఠాకూర్‌లు దాడి చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే సంజయ్ ను ప్రశ్నిస్తే నాపై కేసులా అని నిలదీశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే గతంలో స్వయంగా చెప్పారని రాబోయో రోజుల్లో గ్రామాలకు వచ్చే పార్టీ మారిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ కార్యకర్తలమంతా బరాబర్ రాళ్లతో కొడతామన్నారు. మాపై దాడులు ఆపకుంటే కాంగ్రెస్ ఆఫీసుల మీద దాడులు చేస్తామని, కాంగ్రెస్ నాయకులను రోడ్లమీద తిరగనివ్వమన్నారు. మాపై దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని మేము కూడా ప్రతిదాడులు చేస్తామన్నారు. ఈ విషయాన్ని డీజీపీకి మొన్న చెప్పామని మళ్లీ చెబుతున్నానన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

**కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. నేడు విచారణకు రావాలని మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని గతంలో కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల నేపథ్యంలో ఈ నోటీసులు జారీ చేశారు. అయితే నేడు కరీంనగర్ కోర్టుకు హాజరుకావల్సి ఉందని విచారణకు ఎల్లుండి హాజరవుతానని పోలీసులకు తెలిపారు. ఇటీవలే కరీంనగర్ కలెక్టరేట్ లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో జరిగిన ఘర్షణ వ్యవహారంలో కౌశిక్ రెడ్డి అరెస్టై బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంతలో పోలీసుల నుంచి మరో నోటీసు రావడం సంచలంగా మారింది.

# కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట.. బలమైన వాదనలు వినిపించాలి

అధికారులకు సూచించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందని.. ఆ చట్టం ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌనిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగానే రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని.. ట్రైబ్యునల్ తదుపరి విధివిధానాలపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినాస్టే ఇవ్వలేదని గుర్తు చేశారు. ఏపీ సర్కారు ఎలాంటి అనుమతులూ లేకుండా 'గోదావరిబనకచర్ల' అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై అభ్యంతరాలు తెలుపుతూ.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు, ఏపీ సీఎం చంద్రబాబుకు, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) లేఖలు రాయాలని ఆదేశించారు. విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రమైనా ఏ నది పైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు.

పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. ఇక.. గురువారం నుంచి రెండు రోజుల పాటు కృష్ణా ట్రైబ్యునల్‌లో నీటి పంపకాలపై వాదనలు జరుగనున్న నేపథ్యంలో తెలంగాణ తరఫున బలమైన వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయవాదులు వైద్యనాథన్, గోపాల్ శంకర్ నారయణన్‌కు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల వాటా ప్రతిపాదనకు గత బీఆర్ఎస్ సర్కారు సూచనప్రాయంగా ఒప్పుకుందని ఆయన మీడియాతో అన్నారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని.. రాష్ట్రంలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున మెజారిటీ టీఎంసీలు రాష్ట్రానికి కేటాయించాలని మంత్రి డిమాండ్ చేశారు. కాగా.. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా పాల్గొన్నారు.

# 5.5 కోట్ల మంది పుణ్యస్నానాలు



- సంక్రాంతి ఒక్క రోజే 3.5 కోట్ల మంది
- ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తులు



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో సంగం నది ఒడ్డున నిర్వహించబడుతున్న మహా కుంభమేళాలో ఈరోజు మూడవ రోజు. జనవరి 13 నుండి ప్రారంభమైన మహా కుంభమేళాలో ప్రతిరోజూ కోట్లాది మంది త్రివేణి సంగమంలో స్నానాలు చేస్తున్నారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుంచే వివిధ అఖాడాల నుంచి సాధువులు వేలాదిగా తరలివచ్చారు. తొలి రోజున 1.75 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేయగా.. సంక్రాంతి ఒక్కరోజునే మొత్తం 3.5 కోట్ల మంది భక్తులు అమృత స్నానాలు చేశారు. రెండు రోజుల్లోనే 5.5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే అరుదైన కుంభమేళా కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు భారీగా తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
16.01.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సైబర్ నేరాల పై అవగాహన

- ఎస్ఐ లక్ష్మి నరసయ్య

పాలకీడు, విశాలభారతి:

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య కోమటికుంట లో సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందం తో ప్రజల కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాలకీడు ఎస్ ఐ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్,కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటియం కార్డ్ వివరాలు,ఓటిపి, వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930,టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ హరీష్, హోంగార్డ్ లక్ష్మయ్య, రవి,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి, ప్రజలు పాల్గొన్నారు.

## విశాలభారతి క్యాలెండర్ అవిష్కరణ



వాజేడు, విశాలభారతి:

పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా విశాలభారతి క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వాజేడు మండల అధ్యక్షులు జీవన్, ఉపాధ్యక్షులు అరికిల్ల సమ్మయ్య, పేరూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు

తొర్రూరు, విశాలభారతి:



మండలంలోని సోమవారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు అన్నారు. సోమారం గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఉత్సాహం మన సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముత్యాల ముగ్గులు మన సంప్రదాయానికి అద్దం పట్టే కళారూపమని, మహిళల సృజనాత్మకతను చాటిచెప్పే మార్గమని అన్నారు.ఈ పోటీల ద్వారా మహిళలకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదిక కల్పించబడిందని, మహిళలు ప్రతిభ కనబరిచి మరింతగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సూచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, జిల్లా నాయకులు బహుమతుల దాత,కాంట్రాక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్,మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మునిగేటి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బందిని తొలగించిన జిల్లా కలెక్టర్

నల్గొండ, విశాలభారతి:

గుర్రంపోడు మండలంలో ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహించారు. గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించడం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేశారు. బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు. ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు.కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు.కాంటాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్,ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా కొత్తా లక్ష్మణ్

నేరేడుచర్ల, విశాలభారతి:



వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా లక్ష్మణ్ నియామకమైనారు. ఈ మేరకు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి బుధవారం నియామక పత్రం అందజేశారు. లక్ష్మణ్ 2023 నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులుగా విశేష రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, జిల్లా అవార్డులు అందుకున్నారు. అలాగే 2024లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా పనిచేసి జోన్ లోని వాసవి మరియు వనితా క్లబ్ లు విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేశారు. సేవా కార్యక్రమాలపై ఆయనకున్న చిత్తశుద్ధిని పరిగణలోకి తీసుకొని 2025 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నియామకమైనారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకం ఉంచి డిస్ట్రిక్ట్ గవర్నర్ గా నియమించిన జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్ నియామకం నేరేడుచర్ల వాసవీ మరియు వనితా క్లబ్ , ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్
- ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

జహీరాబాద్, విశాలభారతి:

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ పేర్కొన్నారు. బుధవారం కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వేగ నియంత్రణ డ్రమ్స్ పరికరాలను కోహీర్ ఎస్ఐకి అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం అతివేగమేనని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనాల వేగా నియంత్రణ ఎంతో అవసరం అన్నారు. ప్రమాదాల నివారణ కొరకు ప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా వేగా నియంత్రణ పరికరాలు అందజేయడం పట్ల ప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానిక ప్రజలు ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు ముల్తానీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, నాయకులు చంద్రప్ప,అలీమ్,దుర్గ ప్రసాద్,మైసయ్య,ఏక్బాల్, సంజీవ్‌రావు, సాగర్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు

వాజేడు, విశాలభారతి:

మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద తెలంగాణ ప్రభుత్వం జనవరి 26న ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డ్ పంపిణీ వంటి పథకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిషత్ అధికారి ఎంపీ ఓ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిసిఓ సర్దార్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు ప్రతిష్టంగా సర్వే చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఏపీవో రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ బాబు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విక్రాంత్, వాజేడు మాజీ సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ రాంబాబు, చెన్నం ఎల్లయ్య, ఖాజావలి, వివిధ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మరియు ప్రజలు పాల్గొన్నారు.



# లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

నూతనకల్, విశాలభారతి:

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులుపాలకుల వాగ్దానాలుసంక్షేమ పథకాల అమలు అనే అంశంపైనిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడుతూభూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అంజపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు మండల కన్వీనర్ బొజ్జ శీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం, నాయకులు బత్తుల శీను, రవి, పోలేపాక మధు, కాసం కృష్ణారెడ్డి, పులుసు సోమనారి, పెద్దింటి జగన్, ఉప్పుల రమేష్, బత్తుల తిరుమలేష్, కుసు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యుడి అలక అధికారుల అత్యుత్సాహంపై ఆగ్రహం

- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తుల మొర
- నేల మీద కూర్చుని నిరసన వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, విశాల భారతి :



కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముందే అధికారులకు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కానీ తీరా చూస్తే భక్తులకు జాతరలో ఏర్పాట్లు బాగా లేవని, ఇబ్బందుల గూర్చి భక్తులు మంత్రితో మొర పెట్టుకున్నారు. పోలీస్ అధికారుల అత్యుత్సాహం, సంబంధిత అధికారుల మధ్య సమన్వయం లేదని కూడా అనేక ఫిర్యాదులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు ఉన్నతాధికారుల తీరు పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేల మీద కూర్చుండే ఆలయ గెస్ట్ హౌస్ వద్ద మీడియా సమావేశంలో పాల్గొన్నారు. గతంలో కూడా సికింద్రాబాద్ లో బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలకు హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రోటోకాల్ పాటించ లేదని, సరైన ఏర్పాట్లు చేయలేదని మంత్రిగా వస్తే మమ్మల్ని పట్టించుకోలేదని అలిగిన సందర్భం గమనార్హం.



# ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే లక్ష్యం

తొర్రూరు, విశాలభారతి:

ఎస్సీ వర్గీకరణను అమలు చేయించడమే లక్ష్యంగా 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాదిగ ఉద్యోగులు,కళాకారులు అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మాదిగ ఉద్యోగులు,కళాకారుల సమావేశం నిర్వహించారు. పాటమ్మ రాంబాబు, బరిగెల బాబులు కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగులు, కళాకారులు మాట్లాడుతూ 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా ఉద్యోగులు, కళాకారులంతా సమయం కేటాయించి లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డప్పులతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తామని తెలిపారు. వర్గీకరణ ప్రజాస్వామ్య డిమాండ్ కు మద్దతుగా అన్ని సామాజిక వర్గాలు, రాజకీయ పార్టీలు, మేధావులు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఓ సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని, వారు వర్గీకరణకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు సోమవారపు ఐలయ్య,మహంకాళి బుచ్చయ్య, తాటికాయల సురేందర్, కుంట కొమ్ము బిక్షపతి,రాయి శెట్టి వెంకన్న, ఉపేందర్,బంధు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
16.01.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## పతంగులు ఎగర వేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్ చెరు, విశాలభారతి: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పతంగులు ఎగర వేశారు. తన కుటుంబ సభ్యులు, మనుమలు, మనుమరాళ్లతో కలిసి ఆయన ఉత్సాహంగా సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కైట్ ఫెస్టివల్

- మైత్రి మైదానానికి భారీగా తరలి వచ్చిన ప్రజలు
- ప్రజలు, ప్రకృతి సహకారంతో కైట్ ఫెస్టివల్ విజయవంతం
- ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు
- ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్ చెరు,విశాలభారతి: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఏర్పాటు చేసిన ఈ పతంగుల పండుగలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కైట్ ఫెస్టివల్ వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలతో మైత్రి మధ్యాహ్నం కిక్కిరిసింది. ఈ సందర్భంగా పృథ్వీ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి సహకరించడం, ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడం వల్ల గతం కంటే భిన్నంగా ఈసారి కైట్స్ ఫెస్టివల్ విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ పతంగుల పండగలో పాల్గొనడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పతంగులు ఎగరవేసేందుకు ప్రకృతి కూడా ఎంతగానో సహకరించిందని ఆయన వివరించారు. మకర రాశిలో ప్రవేశించిన సూర్యుడు ప్రజలందరిపై చల్లని చూపును ప్రసరించాలని ఆయన కోరుకున్నారు. దక్షిణాయనం పూర్తయ్యి ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం అయిందన్నారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పండగలను ఇదే ఉత్సాహంతో నిర్వహించుకుందామని ఆయన అన్నారు. అందుకు తగిన శక్తిని ప్రసాదించాలని ఆ సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నానన్నారు.




## మానవసేవే మాధవసేవ

తొర్రూరు, విశాలభారతి: మానవసేవే మాధవసేవ అని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సూపరిండెంట్ బానోత్ దేవిలాల్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు సమాజసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నిర్మల హాస్పిటల్, రాజేందర్ రెడ్డి హాస్పిటల్ లో రోగులకు, ముత్యాలమ్మ గుడి పక్కకున్న గుడిసెలలో నివసిస్తున్న నిరాశ్రయులకు,గోశాలలో గోవులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవిలాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని మర్చిపోకుండా తమ వంతు సమాజసేవకు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల హాస్పిటల్ డాక్టర్ రంజిత్ కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్, బానోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




## విజేతలకు బహుమతులు అందజేసిన చిలుక మధు సూదన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అనాజ్ పూర్ పాటి వద్ద (బీసీ కాలనీ)లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఎపిపిఎల్ సీజన్07 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి అనాజ్ పూర్ గ్రామ పెద్దలు, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

- రాజ్ కుమార్

ఎల్కతుర్తి, విశాల భారతి : ఇందిరానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబాల రాజ్ కుమార్ ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాడూరి కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబాల రాజ్ కుమార్, యూత్ ఉపాధ్యక్షుడు సందెల నరేష్, మాజీ వార్డ్ సభ్యులు కడారి సందీప్, సాతూరి నరేష్, మిట్టపల్లి దినేష్, కడారి సురేష్, సాతూరి సురేష్, జన్ను వంశీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అస్తమించిన ఉద్యమ కెరటం

- మూగబోయిన ప్రజాగొంతుక
- చెప్యాల ప్రభాకర్ ప్రభాకర్ మరణం తీరని లోటు
- జేఏసీ నాయకులు

భీమదేవరపల్లి, విశాల భారతి : తెలంగాణ ఉద్యమకారుడు, మంచి వక్త చెప్యాల ప్రభాకర్ హఠాన్మరణం భీమదేవరపల్లి మండలంలో విషాదాన్ని నింపింది. తెలంగాణ యాసతో, మండలంలోని గ్రామాల్లో తన మాటలతో విస్తృతంగా తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మాటల మాంత్రికుడు ఇక లేరన్న వార్త ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విషాదం నెలకొంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉన్నది. బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా, జేఏసీ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సేవలు అందించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి అడుగులో అడుగై ముందుకు సాగిన ఉద్యమకారుడు ప్రభాకర్ మంగళవారం గుండెపోటుతో మరణించాడు. ఉద్యమ కాలంలో ప్రొఫెసర్ కోదండరాం ఆశీస్సులతో చెరగని ముద్ర వేసిన ప్రభాకర్ అకాల మరణం అందరినీ షాక్‌కు గురి చేసింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో తన స్పీచ్ తో మండల ప్రజలలో ఉత్తేజం నింపాడని, జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపులో పాల్గొని లాఠీ దెబ్బలు తిని బెదరకుండా జైలుకెళ్లిన నాయకుడు ప్రభాకర్ అని కొనియాడారు. పేదలకు మేలు జరగాలని తపించే ఎంతో భవిష్యత్ ఉన్న భావి నాయకుడిని తెలంగాణ సమాజం కోల్పోయిందని అన్నారు. ప్రభాకర్ కుటుంబాన్ని మండల జేఏసీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు.




## సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

- మీ కుటుంబానికి మీ అవసరం ఉంది.
- సెల్ఫోన్ తో కాదు
- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట, విశాలభారతి రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవల్లో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ స్థానిక వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## బండెనుక బండి కట్టి 56 బండ్లు కట్టి

- బ్రహ్మోత్సవాలకు బయలెల్లిన కొత్తపల్లి ఎడ్లబండ్ల రథాలు
- 56 ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ
- పోలీసుల భారీ బందోబస్తు
- దారి పొడవున భక్తుల బ్రహ్మరథం



భీమదేవరపల్లి, విశాల భారతి : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి సంక్రాంతికి ఆ గ్రామం నుండి ఎడ్లబండ్ల రథాలు అధిక సంఖ్యలో వెళ్లడం ఆనవాయితీ. మంగళవారం భారీ బందోబస్తు నడుమ బయలుదేరిన ఎడ్లబండ్ల రథాలకు కొత్తపల్లి నుండి కొత్తకొండ వరకు ఏసీపి తిరుమల్, సిఐలు కిషన్ రమేష్, ప్రవీణ్ కొబ్బరికాయలు కొట్టి రథాలను ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో జనవరి మొదటి వారం నుండే పండగ పనులు ప్రారంభం అయ్యాయి. ఎడ్లబండ్లకు రంగులు వేసి, శుభ్రం చేసి, రథాన్ని పూలు, వస్త్రాలతో అలంకరిస్తారు. మకర సంక్రాంతి ఉదయం గ్రామంలో పూజలు ముగించుకొని బయలుదేరిన రథాలకు వివిధ గ్రామాల ప్రజలు హారతులు పట్టారు. గ్రామస్థులు 1968లో 5 ఎడ్లబండ్లతో రథయాత్ర ప్రారంభించి ప్రస్తుతం 56 రథాలతో ముందుకు కొనసాగుతున్నారు. ఈ జాతరలో ఎడ్లబండ్ల రథాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొత్తపల్లిలో ఉదయం ప్రారంభమైన ఎడ్లబండ్ల రథయాత్ర రాత్రి 10 గం.లకు కొత్తకొండకు చేరుకున్నాయి. ప్రతి ఏటా సంక్రాంతి రోజున ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు తిరగడం ఆనవాయితీగా వస్తుంది. కొత్త కొండకు చేరగానే ఆలయ ఈవో కిషన్ రావు వారికి స్వాగతం పలికారు.



## జై వీరభద్ర నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

- బారులు తీరిన లక్షలాది భక్తులు
- అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు
- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు

భీమదేవరపల్లి, విశాల భారతి : జై వీరభద్రా.. జైజై వీరభద్రా.. అంటూ భక్తుల శరణుఘోషతో కొత్తకొండ మార్మోగింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల తాకిడికి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. దర్శనం కోసం భక్తులు గంటల పాటు వేచి చూశారు. కోరిన కోర్కెలు తీర్చాలని కోడెలను కట్టారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోరమీసాలు, గుమ్మడి కాయలు భక్తులు ముట్టజెప్పారు. తమ గండాలు తొలగాలని గండదీపంలో నూనె పోశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**వీరభద్రుని సన్నిధిలో ప్రముఖులు:**

కొత్తకొండ వీరభద్ర బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు వీరభద్రున్ని దర్శించుకున్నారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ గుమ్మడికాయ నెత్తిన పెట్టుకొని ప్రదక్షిణలు చేసి భద్రకాళి సమేత వీరభద్రున్ని దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, కొత్తకొండను పర్యాటక రంగంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల ఎజ్రా, పొన్నాల మురళి, గజ్జెల సోదరులు రమేష్, సురేష్, సిద్ధమల్ల కృష్ణ, దూడల సంపత్ తదితరులు ఉన్నారు.

**వీరభద్రుని దర్శించుకున్న వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా:**


కొత్తకొండలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝ కుటుంబ సమేతంగా వీరభద్రున్ని దర్శనం చేసుకున్నారు. ఎడ్ల బండిపై ఆలయం చుట్టూ తిరిగి మొక్కులు చెల్లించుకుని, బందోబస్తుపై ఆరా తీశారు. అనంతరం వారి పిల్లలతో కలిసి సరదాగా రంగులరాట్నం ఎక్కారు. ఆయన వెంట కాజీపేట ఏసీపీ తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఉన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
16.01.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com


# పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఎ.శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా ఈనెల 21 నుంచి నిర్వహించే గ్రామసభల్లో ఆమోదం పొందాలని సూచించారు. ఈనెల 26న నాలుగు పథకాలను ప్రారంభించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ.. "ప్రతిష్ఠాత్మక పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదు. రైతుభరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవెన్యూశాఖ ద్వారా వ్యవసాయశాఖకు పంపించారు. సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సందర్శించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలను చదివి వినిపించి ఆమోదం పొందాలి. ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాకు, రేషన్ కార్డుల మంజూరు కోసం రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితాకు గ్రామసభల్లో ఆమోదం పొందాలి. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి.



## సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించాలి

- సాగు చేయు భూములకే రైతు భరోసా
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, విశాల భారతి

సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పర్యాటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్ర స్థాయి పర్యటనల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములను గుర్తించాలన్నారు. సాగు చేయని భూములలో రాళ్లు, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణం లోని లే అవుట్ లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీ లకి సంబందించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. తదుపరి సాగు చేసే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయలను రైతు భరోసా పథకం క్రింద ప్రభుత్వం అందెజెస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సుక్మిద్దీన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్రాంతికి ఆహ్వానం తెలుగువారి 'సంక్రాంతి'

- గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

ఆమనగల్లు, విశాల భారతి :

తెలుగు వారి సంప్రదాయంలో పెద్ద పండుగ అంటే సంక్రాంతి అని ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యం ఉందని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన స్థానిక శ్రీశ్రీశ్రీ భూనీలాసమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పాలు పొంగింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలతో కలిసి పాల్గొన్నారు. వేద విద్వాంసులు శ్రీ మెళ్ళూరి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో గణపతి, విశ్వక్సేన, సూర్య అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పాలుపొంగించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా భోగభాగ్యాలతో, సిరిసంపదలను కురిపిస్తూ, కొత్త కాంతులను వెదజల్లుతూ, కొత్త ధాన్యాలు ఇంటికి చేరుకునే వేళ, ప్రతి ఇంటా ఎంతో శోభాయమానంగా ఈ మూడు రోజుల పండగ జరుపుకోవాలని అన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, దేశవిదేశాల నుంచి తెలుగు వారు పల్లెకు చేరుకునే ఏకైక పండుగ సంక్రాంతి అంటే అతిశయోక్తి కాదు అని అన్నారు. సంక్రాంతి పర్వదినాన గ్రామ పెద్దలతో కలిసి వేద విద్వాంసులు వెంకటేశ్వర శర్మ, ఆలయ అర్చకులు శ్రీధర్ పంతులు, శ్రీమన్నారాయణ, శ్రీనివాసులు లను శాలువాలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు బాచిరెడ్డి నరేందర్ రెడ్డి ,గ్రామ పెద్దలు గూడూరు జంగారెడ్డి, సిరిగిరి బ్రహ్మాచారి,గూడూరు సాయిరెడ్డి,గూద రాములు, గుద్దేటి వెంకటేష్ గుప్తా,ప్రభు లింగం, ఆంజనేయులు,బాచిరెడ్డి రవీందర్ రెడ్డి,అమృతం పాండు,బాచిరెడ్డి అశోక్ రెడ్డి, కంటేకార్ వెంకటేష,నర్సిరెడ్డి,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## అనుక్షణం అలర్ట్ జాతర పోలీస్ కంట్రోల్ రూం

- 24 గంటలు సేవలు అందిస్తున్న పోలీస్ సిబ్బంది
- తప్పిపోయిన 8 మందిని సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగింత
- ఎల్కతుర్తి సీఐ పులి రమేష్

విశాలభారతి, భీమదేవరపల్లి :

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. లక్షలాది భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు ఆదేశాల మేరకు పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, 24 గం.ల నిరంతర సేవలు అందిస్తున్నట్టు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తెలిపారు. తప్పిపోయిన చిన్నపిల్లలు, వృద్ధులు, ఇతరులు పోలీస్ కంట్రోల్ రూం వద్దకు రాగానే వారి వివరాలు సేకరించి మైక్ ద్వారా సమాచారం ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఎల్కతుర్తి మండలము కేశవాపూర్ గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మి అనే వృద్ధురాలు తన కుటుంబ సభ్యులతో జాతరకు వచ్చి తప్పిపోగా, పోలీస్ కంట్రోల్ రూం ద్వారా ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ బ్రహ్మోత్సవాలలో ఇప్పటి వరకు పోలీసు కంట్రోల్ రూం ద్వారా జాతరలో తప్పిపోయిన 8 మంది చిన్నపిల్లలు, 5 గురు వృద్ధులను కుటుంబ సభ్యులకు అప్పగించటం జరిగిందని అన్నారు. నిరంతరం సేవలు అందిస్తున్న పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా సిఐ రమేష్ అభినందించారు.







# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- ఇండ్ల ముందు ముగ్గులు వేసిన మహిళలు
- ఉత్సాహంగా గాలిపటాలు ఎగరవేసిన చిన్నారులు

ఆమనగల్లు, విశాల భారతి :

తెలుగు వారింట సంబరాలను కురిపించే సంక్రాంతి శోభతో కల్వకుర్తి నియోజకవర్గం అలరారింది. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాలు పంచుకుని పండగ మజాను ఆస్వాదించారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా సంక్రాంతి సంబరాల సందడే కనిపించింది. విద్యా సంస్థలకు సెలవులు రావడంతో చిన్నారులతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు ఎంతో ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేస్తూ సంక్రాంతి శోభను మరింతగా ఇనుమడింపజేశారు. ప్రతిచోటా మైదానాలు, ఖాళీ ప్రదేశాలే కాకుండా ఎత్తైనా భవంతుల మీద నుండి పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. రంగురంగులతో వివిధ రూపాల్లో ఉన్న గాలిపటాలను పోటాపోటీగా ఎగురవేస్తూ, తమతమ పతంగులను డీల్ వేస్తూ సంక్రాంతి మజాను ఆస్వాదించారు. తెగిన గాలిపటాల కోసం చిన్నారులు వీధుల్లో ఉరుకులు, పరుగులు తీస్తూ సందడి చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కనుల పండువగా ప్రజలు జరుపుకున్నారు. రంగవల్లులను ప్రతి ఇంటి ముందు అలంకరించి సంక్రాంతి వైభవాన్ని చాటుకున్నారు. ఈ ప్రాంతాలకు చెందిన వారు ఇతర ప్రాంతాలలో ఉద్యోగరీత్యా ఉన్నవారు, పండుగకు పట్టణాల నుంచి గ్రామాలకు చేరుకోవడంతో సందడి నెలకొంది. పండుగ సందర్భంగా పలు గ్రామాలలో సాంస్కృతిక, క్రీడా పోటీలను నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులతో అందమైన ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టారు. సంక్రాంతి సందర్భంగా ప్రముఖ దేవాలయాలన్నీ ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి. పల్లెలు, పట్టణాలు కళకళలాడుతున్నాయి. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు హుషారెకిత్తిస్తున్నాయి. బుధవారం కనుమను సందడిగా జరుపుకున్నారు. మహిళలు ముగ్గుల కలర్స్, చిన్నారులు గాలిపటాలను కొనుగోలు చేస్తూ పల్లెలు, పట్నాలు సందడిగా కనిపించాయి. మార్కెట్, దుకాణాలు మహిళలతో కిటకిట లాడాయి. పట్నం వెళ్లిన వారంతా పల్లెకు రావడంతో సందడిగా కనిపించాయి.

**మటన్, చికెన్ కోసం ఎగబడ్డ జనాలు:**
సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండగ వేడుకలు ఊపందుకున్నాయి. బుధవారం తెల్లవారుజాము నుండే మాంసాహారం కొనుగోలు చేసేందుకు ప్రజలు మటన్, చికెన్ దుకాణాల వద్ద ఎగబడ్డారు. ఒక్కొక్కరికీ మటన్ అందించేందుకు దాదాపు అరగంటకు పైగా సమయం పడుతుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పథకాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించిన మహిళలు

జమ్మికుంట, విశాల భారతి :

మండలంలోని చల్లూరు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం కనుమ పండుగ రోజున ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కాంగ్రెస్ ప్రజాపాలన, అందిస్తున్న ఆరు ఉచిత పథకాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, 500కే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంట్, ఇందిరమ్మ గృహాలను ముగ్గుల పోటీలలో ప్రదర్శించారు. ఈ పోటీలలో నలుగురి విజేతలకు చీరలు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలే మధుసూదన్, యూత్ నాయకులు ఎండి సోహెల్, నారాయణదాసు, కార్తీక్, నల్లవెల్లి సమ్మయ్య, ఎలివేణి సమ్మయ్య, బొంగుని రాజయ్య, తాండ్ర లక్ష్మణ్, బోదాసు సదయ్య, గంజి రాజు, మరియు చల్లూరి గ్రామ యువత మహిళలు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఆమనగల్లు, విశాల భారతి :



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అమ్మ వారికి పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో సుఖశాంతులతో ప్రేమతో అందరూ కలిసిమెలిసి ఉండాలని వర్షాలు బాగా పడి పంటల దిగుబడి బాగా రావాలని పశు సంపద పెరగాలని రైతులు లాభాల బాట పట్టి సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరాసింగ్ నాయక్, జవహర్ లాల్ నాయక్, శేఖర్ గౌడ్, మల్లేష్ నాయక్, తులసి రాం నాయక్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా కనుమ "పశువుల పండుగ"

- గోవులకు ప్రత్యేక పూజలు చేసిన సిఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబు

భీమదేవరపల్లి, విశాల భారతి :



అత్యంత వైభవంగా జరుగుతున్న వీరభద్రుని మహోత్సవాలలో భాగంగా బుధవారం కనుమ వేడుకలు నిర్వహించారు. కనుమను "పశువుల పండుగ"గా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంతో రైతులు తమకు సహాయపడిన పశు, పక్షాదులను పూజిస్తారు. సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పని చేసిన ఆవులను, ఎద్దులను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. ఈ సందర్భంగా సిఐపులి రమేష్ మాట్లాడుతూ, పాడిపంటలతో రైతుల జీవితాలు కళకళలాడాలని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, ఆలయ డైరెక్టర్లు గనబోయిన కొమురయ్య, కొంగోండ సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల ఎఙ్రా, పొన్నాల మురళి, గజ్జెల సోదరులు రమేష్, సురేష్, సిద్ధమల్ల కృష్ణ, దూడల సంపత్, ఆలయ అర్చకులు కే. రాజయ్య, వినయ్ శర్మ తదితరులు ఉన్నారు



## బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మున్సిపాలిటీలోని బోదిరే గల్లీ బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో సుమారు 150 మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గల్లీ మొత్తం ముగ్గులతో నిండిపోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. సంస్కృతి సంప్రదాయాలు,దేశ భక్తి లాంటి సందేశంతో వేసిన ముగ్గులు ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్నా ప్రతి మహిళకు యూత్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బోదిరే స్వామి మాట్లాడుతూ.. గల్లీ వాసులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గులకు మహిళలకు వీడదీయరాని సంబంధం ఉందని, స్త్రీలలో దాగిన కళాత్మకతను బయట పెడతయని అన్నారు. సంక్రాంతి అంటే సంస్కృతి, సంప్రదాయాల పండుగని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి, రెండోవ, మూడోవ బహుమతులను బోదిరే స్వామి తన సొంత ఖర్చులతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, కౌన్సిలర్లు బోదిరే నర్సయ్య,బోర్ లింగం, సి.హెచ్ గంగాధర్, యూత్ అధ్యక్షుడు నీలం రవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, అనంతరావు, బోదిరే తిరుపతి, ప్రసాద్, కంకణాల రాజేశ్వర్,రావుట్ల హరీష్,అరుణ్, రఘు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
16.01.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
గతానికి భిన్నంగా రాష్ట్రంలో ఈసారి ఎప్‌సెట్ అగ్రికల్చర్‌తో ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, మే 2 నుంచి 5వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం మొత్తం ఏడు ప్రవేశ పరీక్షల తేదీలను వెల్లడించింది. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలపడంతో ప్రవేశ పరీక్షల తేదీలను విద్యామండలి విడుదల చేసింది.
ఈసారి ప్రవేశ పరీక్షలను ముందుగా జరుపుతామని గతంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ప్రకటించగా.. గతం కంటే ఈసారి మరింత ఆలస్యం అవుతుండటం గమనార్హం. మొత్తం ఏడు ప్రవేశ పరీక్షల్లో ఐదు జూన్ నెలలో జరగనున్నాయి. జూన్ 19వ తేదీతో పరీక్షలు ముగియనున్నాయి. సాధారణంగా ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎప్‌సెట్‌కు 45 రోజుల సమయం ఇచ్చేవారు. ఈసారి అగ్రికల్చర్ విద్యార్థులకు 39 రోజులు, ఇంజినీరింగ్ విభాగం వారికి 42 రోజుల వ్యవధి మాత్రమే మిగిలింది.



# రంగ రంగ వైభవంగా పీవీ వంశస్థుల వీరభద్ర రథోత్సవం

- 100 సం.లుగా కొనసాగుతున్న ఆచారం
- హాజరైన పీవీ కుటుంబీకులు

భీమదేవరపల్లి, విశాల భారతి :

మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వీరభద్ర రథోత్సవం యాదవుల డోలు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, హరిజన డప్పులు, మహిళల కోలాటల మధ్య ఆద్యంతం వైభవంగా కొనసాగింది. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బండ్లు తిరిగే రోజున వంగర గ్రామం నుండి పి.వి.కుటుంబీకులు ఈ రథోత్సవాన్ని వంద సంవత్సరాల కాలంగా నిర్వహిస్తున్నారు. పి.వి. వంశస్థుల తరపున పి.వి.ప్రభాకర్ రావు నెత్తిన గుమ్మడికాయ పెట్టుకొని సాంప్రదాయ రీతిలో రథానికి అందించారు. పి.వి.మనోహర్ ఇంటి వద్ద, పి.వి.మదన్ మోహన్, పి.వి.మాధవరావు ఇంటి వద్ద ఆయన కుమారుడు శరత్ వీర భద్రునికి మొక్కులు చెల్లించారు. వంగర గ్రామంలో నిర్వహించిన రథోత్సవాన్ని పి.వి.తనయుడు పి.వి.ప్రభాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.వి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ఈ రథోత్సవానికి 100 సం.ల చరిత్ర వుందని, తమ కుటుంబానికి కొత్తకొండ వీరభద్రుడు ఇలవేల్పని అన్నారు. తమ తండ్రిని దత్తత తీసుకున్న రంగారావు నాయనమ్మ సంతాన ప్రాప్తి కొరకు, గ్రామస్థుల యోగక్షేమాల కొరకు, కొత్తకొండ వీరభద్రునికి సంక్రాంతి వేళా పూర్తిగా కలపతో తయారు చేసిన రథాన్ని తయారు చేసి కొత్తకొండకు చేరుకునే విధంగా స్వామివారిని మొక్కుకోవడ జరిగిందని నాటి నుండి నేటి వరకు ఈ రథోత్సవం క్రమంతప్పకుండా కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రస్తుత కార్యక్రమ సమన్వయకర్త పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ, వంగర గ్రామంలోని రథం గతంలో మూడంతస్తులుగా వుండేదని, విద్యుత్ తీగల కారణంగా ఒకే అంతస్తుకు కుదించామని అన్నారు. దీనికి కావలసిన చక్రాలు కొల్ల మల్లారెడ్డి వంశీకులు, రథాన్ని లాగేందుకు కాడెద్దులను రైతులు సమకూర్చుతారని తెలిపారు. ఈ సందర్భంగా పి.వి. మనుమడు రాఘవేంద్ర కాశ్యప్ జూమ్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, శ్రీరామోజు మొండయ్య, ఒల్లాల రమేశ్, సతీష్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, నల్లగోని లక్ష్మీ నారాయణ, వడ్ల వెంకటేశ్వర్లు, శ్రీరామోజు శ్రీను, లక్ష్మీకాంతరావు, మారెం సతీష్, ప్రభు, సుమన్, ఏ.గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

- ఎమ్మెల్యే యశస్విని

దేవరుప్పుల, విశాల భారతి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనుమ పండుగ సందర్భంగా దేవరుప్పుల మండలవ్యాప్తంగా మండలకేంద్రంలో ఉన్న జడ్పీ హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల (హనుమాండ్ల) యశస్విని రాజారమ్మోహన్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా ముగ్గుల



పోటీలలో పాల్గొన్న 247 మంది మహిళలకు ప్లేట్లు, యువతులకు, పిల్లలకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ విజేతలకు షీల్డ్, పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల అండాలు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్ల కొండ తార,మండల ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,మహ్మద్ రసూల్, జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# వరిలో తడి పొడి సాగుపై అవగాహన

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మండలం కారేపల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తడి పొడి సాగుపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ నోముల మహేందర్ మాట్లాడుతూ.. వరిలో నీటిని ఆదా చేసుకునే పద్ధతులను రైతులు అమలు చేసుకోవాలని సూచించారు. వరిలో కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని కేవలం 45 తడులతో తడి పొడి విధానం పాటించి సాగు చేయవచ్చు అని చెప్పారు. నీరు వృథా కాకుండా యాసంగిలో పంట చివరి దశ వరకు పొలాలకు సాగు నీరు అందించవచ్చు అని తెలిపారు. ఈ విధానంలో 30 సెంటీమీటర్ల ఎడబ్ల్యుడీ పైపును 15 సెంటీమీటర్ల వరకు రెండు సెంటీమీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని జల్లెడ మాదిరి తయారు చేసుకుని దీన్ని పొలం గట్టు నుంచి మీటర్ దూరంలో రంధ్రాలు భూమికి సమాంతరంగా మునిగిపోయేలా అమర్చుకోవాలి అన్నారు. భూ ఉపరితలం నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు నీరు కిందకు పడిపోయినప్పుడు ఐదు సెంటీమీటర్ల మాత్రమే నీటిని అందించాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుండి వెలువడే మీథేన్ వాయు వల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్ ని తగ్గించి మనం పర్యావరణం కాపాడుకోవడంతో పాటు 15 నుంచి 30% దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు రైతులకు ఏడబ్ల్యాడి పైపులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ నోముల మహేందర్,చింత శ్రీనివాస్, గ్రామ రైతులు,గ్రామ మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.



# అధ్యాపకుల సంఘం నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా నర్సింహ స్వామి

బాల్కొండ, విశాల భారతి

తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ లో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డా.మండలోజు నర్సింహ స్వామికి స్థానం దక్కింది. హైదరాబాద్ లో ఆ సంఘం నూతన కార్యవర్గాన్ని, అలాగే డా.మండలోజు నర్సింహ స్వామిని నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మండలోజు నర్సింహ స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఇంచార్జ్ గా నియామక పత్రం అందజేసిన సందర్భంగా అధ్యాపకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు,రాష్ట్ర అధ్యక్షుడు కామిని సుదర్శన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఠల్ కి ధన్యవాదాలు తెలియజేశారు. పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న స్కాలర్షిప్ లు తదితర ప్రోత్సాహకాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని,లెక్చరర్ల సమస్యల సాధనకు సంఘం తరపున పోరాటం చేస్తానని,బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు డా. మండలోజు నర్సింహస్వామి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# భీమ్‌గల్ సీఐపై బదిలీవేటు

- జిల్లా హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

బాల్కొండ, విశాల భారతి



కేసుపై ఆరోపణలను ఎదుర్కొంటున్న భీమ్‌గల్ సీఐ నవీన్ కుమార్ పై పోలీస్ ఉన్నతాధికారులు బదిలీవేటు వేశారు.
నిజామాబాద్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొడుకు తండ్రిపై దాడి కేసు విషయంలో ఆర్మూర్ ఏసీపీ విచారణలో కొడుకుకు సీఐ సహకరించారని తండ్రి చేసిన ఆరోపణపై అధికారులు బదిలీ చేశారని సమాచారం. సీఐపై వచ్చిన ఆరోపణలపై పోలిస్ అధికారులు ఇంకా విచారణ జరుపుతున్నారు.




# పసుపు బోర్డు సాధించడం పట్ల ధన్యవాదాలు

బాల్కొండ, విశాల భారతి

నిజామాబాద్ కు పసుపు బోర్డును సాధించడం పట్ల ఎంపీ అరవింద్ కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపింది. నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి)కి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోటగల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. పసుపు బోర్డును నిజామాబాద్ కు మంజూరు చేయించడంతో పాటు,జిల్లాకు చెందిన రైతు పల్లె గంగారెడ్డిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,స్థానిక భాజపా నాయకుడు యాదాల నరేష్ ఇంట్లో ధన్యవాదాలు తెలిపేలా ముగ్గు వేసింది. ముగ్గులో ప్రధాని మోడీ, ఎంపీ అరవింద్, కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది. తనకి ఇప్పటివరకు ఓటు హక్కు రాలేదని,ఓటు హక్కు రాగానే వేసే మొదటి ఓటు నుండి జీవితాంతం వేసే చివరి ఓటు వరకు ఎవరికి వేయాలో నిర్ణయించుకున్నాని తెలిపారు. కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపీ అరవింద్ యువత వేసిన ముగ్గు తనని మంత్రముగ్ధుల్ని చేసిందని, తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు.



# కొత్తకొండ బ్రహ్మోత్సవాలకు ప్రధాన ఆకర్షణ "మేకపోతుల బండి"

భీమదేవరపల్లి, విశాల భారతి :

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు కుమ్మరుల మేకపోతుల బండి ప్రధాన ఆకర్షణ. బుధవారం అర్ధరాత్రి వేలేరు మండలం ఉప్పరపల్లి గ్రామస్తులు వీరభద్రస్వామి ఆలయానికి మేకపోతులతో తీసుకొచ్చే సాంప్రదాయం శతాబ్దాలకు పైగా కొనసాగుతుంది. ఇలా చేయడం వలన పాడిపంటలు, పశు, పక్షాదులు సురక్షితంగా ఉంటాయని వారి నమ్మకం.



# ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట, విశాల భారతి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, టేకుమట్ల గ్రామ ముద్దుబిడ్డ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అట్టహాసంగా జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు తీసుక వచ్చిన కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్నవారికి కొండంత అండగా ఉంటున్నా గట్టు శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ జ్యోతి దంపతులను పూలదండలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్ తనయుడు గట్టు ప్రీతమ్, పార్టీ నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్, సురారపు యుగేందర్, దాసరి శ్రీను, చింతమల్ల శ్రీనివాస్, మక్కా శ్రీను, బొడ్డు నరేష్, పోకల వరుణ్, బొడ్డు రాంబాబు, సందీప్, శ్రీను, రమేష్,మల్లయ్య, లింగయ్య, బొర్రాజు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల వేణారెడ్డిని కలిసిన పెయింటర్స్ నూతన కమిటీ

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్యాపేట జిల్లా పెయింటర్స్ యూనియన్ సభ్యుల నూతన కమిటీ పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిని కలిసి శాలువతో సన్మానించి పూల బొక్కే ఇచ్చి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాముల ఉపేందర్, ఉపాధ్యక్షులు కే సైదులు (పిట్టి), వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, కోశాధికారి మోరా సైదులు, గౌరవ సలహాదారులు గుండాల కృష్ణ, కార్యవర్గ సభ్యులు చిన్న షేక్ బాబా, రఫీ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# 'గేమ్ ఛేంజర్' రన్‌టైంతో నేను సంతృప్తిగా లేను : శంకర్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్నదాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' (Game Changer) ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.



# 50 ఏండ్లు పూర్తి చేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్..

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు."రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్టులు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.



# ప్రభాస్ రాజాసాబ్‌కు మాస్ ఆల్బమ్..

గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రాల్లో ఒకటి రాజాసాబ్ . మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోంది. రాజాసాబ్‌లో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో సినిమా అప్‌డేట్స్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు.వారి కోసం ఆసక్తికర వార్తను షేర్ చేశాడు మ్యూజిక్ ఎస్ థమన్. ఈ సినిమాకు మాస్ ఆల్బమ్ రెడీ చేశామన్నాడు ఎస్ థమన్. అంతేకాదు పాటలెలా ఉండబోతున్నాయో కూడా హింట్ ఇచ్చేశాడు. ఆల్బమ్‌లో 6-7 పాటలుంటాయి. నాలుగు పూర్తి చేశాం. మిగిలినవి కంప్లీట్ చేయాల్సి ఉంది. సినిమాలో 30-40 ఓఎస్‌టీ ట్రాక్స్ ఉండబోతున్నాయి. ఇవి టాలీవుడ్‌లో బెస్ట్ ఓఎస్‌టీగా నిలువబోతుందంటూ చెప్పకొచ్చాడు. ఆల్బమ్‌లో ఇంట్రడక్షన్ సాంగ్, మాస్ నంబర్, ఐటెం సాంగ్, ముగ్గురమ్మాయిలతో సాంగ్ (3 పాటలు )తోపాటు థీమ్ సాంగ్ కూడా ఉండబోతుందని, రాజాసాబ్ కోసం డిఫరెంట్ వరల్డ్‌ను సృష్టిస్తున్నామని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌లో సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తున్నాడు థమన్.ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో ప్రభాస్ యాక్టింగ్ అద్భుతమంటూ ఆకాశానికెత్తేశాడు థమన్. రాజాసాబ్ గ్లింప్స్ చూస్తే.. ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. రాజాసాబ్ మోషన్ పోస్టర్ ఇప్పటికే రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. నయనతార స్పెషల్ సాంగ్‌లో మెరువనుందని ఇన్‌సైడ్ టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# హాట్ కాస్ట్యూంలో కేతిక తగ్గేదేలే

కేతిక ఇదిగో ఇలా రిసార్ట్ లాంజ్‌లో తీరిగ్గా కెమెరాలకు ఫోజులిచ్చింది. రిలాక్స్‌డ్‌గా భంగిమలో కూచున్న కేతిక థై సొగసులను ఎలివేట్ చేసింది.ఆకాశ్ పూరి 'రొమాంటిక్' చిత్రంతో కథానాయికగా పరిచయమైన ఉత్తరాది బ్యూటీ కేతిక శర్మ తనదైన అందం నటనతో మైమరిపించింది. నాగశౌర్య 'లక్ష్య' , వైష్ణవ్ తేజ్ సరసన 'రంగ రంగ వైభవంగా' చిత్రాలలోను నటించింది. ఇటీవల నితిన్ నటించిన రాబిన్‌హుడ్ లో అధీ ధా సర్‌ప్రైజ్ అనే ప్రత్యేక పాటలో నర్తించింది. సినిమాలు, కెరీర్ సంగతి అటుంచితే కేతికకు సోషల్ మీడియాల్లో అద్భుతమైన ఫాలోయింగ్ ఉంది. ఈ బ్యూటీ అందచందాలు, నటప్రతిభకు ప్రత్యేకించి ఫాలోవర్స్ ఉన్నారు. ఇన్ స్టాలో నిరంతర ఫోటోషూట్లతోను ఫ్యాన్స్ ని ఆకర్షిస్తూనే ఉంది. కేతిక తాజాగా ఇన్ స్టాలో ఓ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసింది.కేతిక ఇదిగో ఇలా రిసార్ట్ లాంజ్‌లో తీరిగ్గా కెమెరాలకు ఫోజులిచ్చింది. రిలాక్స్‌డ్‌గా భంగిమలో కూచున్న కేతిక థై సొగసులను ఎలివేట్ చేసింది. ఈ ఫోటోషూట్ కి 'మంత్రము' అనే హ్యాష్ ట్యాగ్‌ని జోడించింది. కేతిక మంత్రముగ్ధం చేసే అందచందాలకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా షేర్ అవుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కేతిక తదుపరి తెలుగు తమిళంలో కథలు వింటోంది. ప్రత్యేక గీతంలో నర్తించిన 'రాబిన్ హుడ్' త్వరలో విడుదల కానుంది. ఎం రాజేష్ దర్శకత్వంలో ఓ సినిమాకి సంతకం చేసింది. కానీ అధికారికంగా వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.